# మరోసారి అధ్యక్ష పీఠంపై రవిచంద్ర

**జిల్లా రైస్‌మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవం**


డీఎస్ రవిచంద్ర, అధ్యక్షుడు


మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి


ఓలం కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు

మరిపెడ, ఏప్రిల్ 15: సుమారు దశాబ్దకాలంగా జిల్లా రైస్‌మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న డీఎస్ రవిచంద్ర మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైస్‌మిల్లర్స్ ఏకగ్రీవంగా రవిచంద్రను అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఓలం కృష్ణమూర్తిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్ రవిచంద్ర మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ బాధ్యులు, సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కార్యవర్గాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. వరుసగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన డీఎస్ రవిచంద్రను పలువురు అభినందించారు.

## జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 15 : తెలంగాణ జాయింట్ యాక్షన్ జిల్లా నూతన కమిటీ (జేఏసీ)ని మంగళవారం పట్టణంలో ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా జేఏసీ నూతన కమిటీ చైర్మన్‌గా వడ్డెబోయిన శ్రీనివాస్, జనరల్ సెక్రటరీగా మహ్మద్ రఫీ, అడిషనల్ జనరల్ సెక్రటరీగా సంకా బద్రీనారాయణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా రోహిత్, ప్రసాద్, రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. మల్లారెడ్డి, యాకుబ్, శ్రీశైలం, దేవేందర్, భద్రునాయక్ పాల్గొన్నారు.

# శ్రామిక వర్గ పక్షపాతి ముక్తార్ పాషా

- ఎన్డీ కేంద్ర కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్‌రావు
- కొత్తపేటలో స్మారక స్తూపం ఆవిష్కరణ

బయ్యారం, ఏప్రిల్ 15: శ్రామికవర్గ పక్షపాతి కామ్రేడ్ ముక్తార్ పాషా అని న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఐఎఫ్టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి ముఖ్తార్‌పాషా స్మారక స్తూపాన్ని కొత్తపేటలో మంగళవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని కోదండరామ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తుదిశ్వాస వరకు కార్మికులు క్షేమం కోసం పరితపించిన ముక్తార్ పాషా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పెంకు కార్మికుల సంఘాన్ని స్థాపించి కార్మిక హక్కులు, సౌకర్యాలు సాధించారని తెలిపారు. యువత ఆయన స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో న్యూడెమోక్రసీ, పీవోడబ్ల్యూ, ఏఐకేఎంఎస్ ఆవునూరి మధు, కే గోవర్ధన్, వీ సంధ్య, మండల వెంకన్న, జీ అనురాధ, జె సీతారామయ్య, బండారి ఐలయ్య, మోకాళ్ల మురళీకృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు, ముక్తి సత్యం, ఏపూరి వీరభద్రం, మాదంశెట్టి నాగేశ్వరరావు ప్రసంగించారు.


స్తూపాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న సాదినేని వెంకటేశ్వర్‌రావు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE



★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

CHANGE OF NAME
★I, PENDLI SHIVA REDDY S/o RAVINDER REDDY (New Name) H.No. 2-58, Seetharampur, Oorugonda VIllage, Damera Mdl, Hanumakonda Dist-506342, T.G. have Changed my name from PENDLI SHIVA RAMAKRISHNA to PENDLI SHIVA REDDY (New Name) S/o RAVINDER REDDY for all Purposes.
NTW-000

CHANGE OF NAME
★I, the undersigned GAI NARAYANA (New Name), previously called GAYYI NARAYANA (Old Name), and residing at H. No. 2-7-454, Excise Colony, Waddepally, Hanamkonda, Hanumakonda District-506370, T.G, India, and solemnly declare.
NTW-17565

CHANGE OF NAME
★I, the undersigned GAI NARESH BABU (New Name), previously called GAYYI NARESH BABU (Old Name), and residing at H. No. 2-7-454, Excise Colony, Waddepally, Hanamkonda, Hanumakonda District - 506370, T.G, India, and solemnly declare.
NTW-17566

CHANGE OF NAME
★I, the undersigned GAI SULOCHANA (New Name), previously called GAYYI SULUOCHANA (Old Name), and residing at H. No. 2-7-454, Excise Colony, Waddepally, Hanamkonda, Hanumakonda District - 506370, T.G, India, and solemnly declare.
NTW-17567


గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# పదహారు నెలల్లో చేసింది శూన్యం

- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆగ్రహం
- తొర్రూరులో సమస్యల పరిష్కార పోరాట సమితి దీక్షలకు మద్దతు


తొర్రూరు సమస్యల పరిష్కార పోరాట కమిటీ రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలుపుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు, ఏప్రిల్ 15: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పదహారు నెలల్లో చేసింది శూన్యమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. వామపక్షాలతో ఏర్పాటైన తొర్రూరు సమస్యల పరిష్కార పోరాట కమిటీ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. తొర్రూరు పట్టణంలో వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని, సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, మినీ ట్యాంక్‌బండ్, డ్రెయినేజీ వంటి మౌలిక సౌకర్యాలను వెంటనే కల్పించాలని డిమాండ్ల సాధన కోసం ఈ దీక్షలు చేపట్టారు. రెండోరోజైన మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దీక్షా శిబిరానికి వచ్చి మద్దతు తెలిపి, దీక్షలో పాల్గొంటున్న నాయకులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలో తొర్రూరు అభివృద్ధికి సుమారు రూ.100కోట్లతో పనులు చేపట్టానని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆయా పనులన్నీ నిలిపివేసి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోందని విమర్శించారు. తొర్రూరులో నిర్మించాల్సిన మినీ ట్యాంక్‌బండ్, డబుల్ రోడ్లు (తొర్రూరు – హరిపిరాల, తొర్రూరు – కంఠాయపాలెం), సెంట్రల్ లైటింగ్, డ్రెయినేజీ వ్యవస్థ, వాగులపై బ్రిడ్జిలు వంటి పనులన్నీ నిలిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూరులో నిర్మించాల్సిన వంద పడకల ఆస్పత్రిని పట్టణానికి దూరంగా అడవిలో నిర్మించడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు. గతంలో తాను ఎండోమెంట్ శాఖతో చర్చించి అవసరమైన భూములను కేటాయించినప్పటికీ, కొత్త ప్రభుత్వం ప్రజా అవసరాలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే ప్రజల్లో పూర్తి విశ్వాసాన్ని కోల్పోనుందని పేర్కొన్నారు. సీనియర్ నాయకుడు పొనుగంటి సోమేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ఎన్నమనేని శ్రీనివాసరావు, మణిరాజు, తుర్పటి రవి, శంకర్, జైసింగ్, ఎస్కే అంకూస్, కాలునాయక్, రాయేశెట్టి వెంకన్న, జాటోత్ స్వామి, భాస్కర్, సోమలింగం, డిష్ శ్రీనివాస్, ఎల్పు కొండ రమేశ్ పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనాథ్
- మహబూబాబాద్, మరిపెడ బస్టాండ్ల ఆవరణల్లో సిబ్బంది ప్రదర్శన

మహబూబాబాద్ రూరల్/మరిపెడ, ఏప్రిల్ 15: తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు కొనసాగుతున్నాయి. 'అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంచుదాం.. సురక్షిత భారతాన్ని నిర్మిద్దాం' అనే నినాదంతో 20వ తేదీ వరకు కొనసాగనున్నాయి. అందులో భాగంగా అగ్ని ప్రమాదాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం ఆ శాఖ సిబ్బంది అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను నీటితో ఆర్పేయడాన్ని మహబూబాబాద్, మరిపెడ ఆర్టీసీ బస్టాండ్ల ఆవరణల్లో ప్రదర్శించారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనాథ్ మాట్లాడుతూ వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో పొలాల వద్ద ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాగ్రత్తలు పాటిస్తూ 101కు డయల్ చేసి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది కృష్ణ, రవీందర్, షఫీ, వెంకన్న పూర్ణచందర్, విశ్వనాథ్ పాల్గొన్నారు. మరిపెడలో అగ్నిమాపక అధికారి రఘుపాల్‌రెడ్డి, సిబ్బంది పాషా, రాజు, బాసు పాల్గొన్నారు.


మహబూబాబాద్ రూరల్ : బస్టాండ్ ఆవరణలో నీటితో మంటలు ఆర్పేయడంపై ప్రదర్శన ఇస్తున్న సిబ్బంది, మాట్లాడుతున్న జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనాథ్

## మైనర్లకు మద్యం.. ఇదేం చోద్యం !


శ్రీదుర్గా వైన్స్‌లో మద్యం విక్రయిస్తున్న బాలుడు

నర్సింహులపేట, ఏప్రిల్ 15 : చట్ట ప్రకారం మైనర్లకు మద్యం అమ్మడం నేరం. కానీ మండల కేంద్రంలోని శ్రీ దుర్గా వైన్స్‌లో మంగళవారం సాయంత్రం స్కూల్ యూనిఫాంలో వచ్చిన ఓ బాలుడికి మద్యం విక్రయించినట్లు స్థానికులు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## చెరువులో పడి పశువుల కాపరి మృతి

చిన్నగూడూరు, ఏప్రిల్ 15: చెరువులో పడి పశువుల కాపరి మృతిచెందిన ఘటన మండలంలోని జయ్యారంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కురవి మండలం తట్టుపల్లికి చెందిన మీసాల ఉప్పలయ్య(55) ఊరిలో బర్రెల కాపరిగా పనిచేస్తున్నాడు. తట్టుపల్లి శివారులోని జయ్యారం పెద్ద చెరువు వద్దకు బర్రెలను మేపేందుకు తోలుకెళ్లాడు. నీళ్లు తాగేందుకు వెళ్లిన బర్రెలను చెరువులో నుంచి బయటికి పంపే క్రమంలో చెరువు నీటిగుంతలో పడిపోయాడు. తోటి బర్లకాపరి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వారు వచ్చి బయటికి తీయగా అప్పటికే మృతిచెందాడు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కురవి పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్రానికి మృతదేహాన్ని తరలించినట్లు తెలుస్తోంది.

## నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 15 : పోలీస్ వ్యవస్థపై విశ్వాసం పెరగాలంటే ప్రతి అధికారి విధులను నిబద్ధతతో నిర్వర్తించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. మంగళవారం టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ న్యాయ సంబంధిత విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని, ప్రతి కేసు విచారణలో చార్జ్‌షీట్లను నిర్దేశిత కాల వ్యవధిలో న్యాయ స్థానాలకు పంపాలని అధికారులను ఆదేశించారు. కోర్టు డ్యూటీల నిర్వహణలో పటిష్టతను తీసుకురావాలన్నారు. విధులు నిర్లక్ష్యం వహించిన వారిపైన కఠినచర్యలు ఉంటాయని పేర్కొన్నారు. సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 15 : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మహబూబాబాద్ అథ్లెటిక్స్ అసోసియేషన్ (మా) అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం అన్నారు. భారత ఆర్చరీ అసోసియేషన్ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా వాసి పుట్ట శంకరయ్యను మంగళవారం పట్టణంలో మా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుంచి ఆర్చరీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రత్యేక గుర్తింపు పొందాడని తెలిపారు. ఇనుగుర్తి సుధాకర్, సారంగపాణి, ముల్లంగి ప్రతాప్, వెంకటరమణ, మురళీకృష్ణ, వాసుదేవ్, సంజీవరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆదుకోవాలి

మరిపెడ, ఏప్రిల్ 15: రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను ఆదుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన మండలంలోని అబ్బాయిపాలెంకు చెందిన జిన్న లచ్చయ్య, కిడ్నీ సర్జరీ చేయించుకున్న పురపాలక సంఘానికి చెందిన బాషిపంగు వెంకన్నను మంగళవారం పరామర్శించారు. ఆయన మాట్లాడారు. జర్నలిస్టులు మూడ శ్రీకుమార్, మహేందర్, రేఖ అశోక్, బోడ శ్రీనివాస్, షానవాజ్, గోవర్ధన్, రాజేశ్, గండి నాగరాజు, అక్తర్‌పాషా, బోడపట్ల వెంకన్న, రియాజ్, ఉమేశ్, వేణు, రాజు, అఫ్జల్ పాల్గొన్నారు.

## మత్స్య సభ్యత్వాలపై విచారణ

కేసముద్రం, ఏప్రిల్ 15: మండలంలోని కాట్రపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక శాఖలో అక్రమంగా సభ్యత్వం ఇచ్చారనే ఫిర్యాదు మేరకు మంగళవారం విచారణ చేసినట్లు మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. మత్స్యశాఖలో సభ్యత్వం కలిగిన కాట్రపల్లికి చెందిన వారి సంతకాలు ఫోర్జరీ చేసి భవానీగడ్డ తండా, శివశంకర్‌నగర్ కాలనీకి చెందిన కొందరు కావాలనే సభ్యత్వం ఇచ్చారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేపట్టామని, నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు పేర్కొన్నారు.

## వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 15 : జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముబీన్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మురళీనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేయాలన్నారు. సింగు రమేశ్, రఫీక్, వెంకట్ పాల్గొన్నారు.

# పట్టాలివ్వాలని గుడిసెవాసుల ఆందోళన

- ప్రభుత్వ భూమిలో వేసిన గుడిసెల తొలగింపునకు యత్నం
- పోలీసులు, బాధితుల మధ్య వాగ్వాదం
- పెట్రోల్ బాటిళ్లతో నిరసన, స్వల్ప ఉద్రిక్తత


పోలీసులను అడ్డుకుంటూ..
రోడ్డుపై బైఠాయించిన గుడిసెవాసులు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 15 : మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కురవి రోడ్‌లో ఉన్న ప్రభుత్వ భూమిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను మంగళవారం రెవెన్యూ అధికారులు, పోలీసులు, మున్సిపాలిటీ సిబ్బంది ఆధ్వర్యంలో తొలగించేందుకు వెళ్లగా తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో గుడిసెవాసులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగి ఘర్షణ వాతావరణం నెలకొంది. ప్రభుత్వం పట్టాలివ్వాలని పోలీసులు, రెవెన్యూ అధికారులను గుడిసెవాసులు అడ్డుకుని పెట్రోల్ బాటిళ్లతో ఆందోళన చేశారు. సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం మాట్లాడుతూ గత మూడేళ్లుగా సీపీఎం ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని ఉంటున్నారని, గతంలో కూడా అనేకమార్లు గుడిసెలను తొలగించే ప్రయత్నం చేసి చాలా మంది పేదలపై కేసులు పెట్టించారని పేర్కొన్నారు. ఇండ్లు లేని నిరుపేదలే గుడిసెలు వేసుకుని ఇక్కడ నివాసం ఉంటున్నారని ధనికులు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే వారి జోలికి పోకుండా అద్దె ఇంట్లో కిరాయి కట్టలేక పేదలు గుడిసెలు వేసుకుంటే పోలీసులు వారిని టార్గెట్ చేసి ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే ఎమ్మెల్యే మురళీనాయక్ గుడిసెవాసులకు అండగా ఉండి పట్టాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ హైదరాబాద్‌లో మాట్లాడుతూ మహబూబాబాద్‌లో పేదల గుడిసెలను కూల్చి ప్రభుత్వ భూమిని పెద్దలకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సీఎం జోక్యం చేసుకుని గుడిసె వాసులకు పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆవాసాలను ధ్వంసం చేయడం అన్యాయం

నెల్లికుదురు, ఏప్రిల్ 15: కురవి గేటు వద్ద సర్వే నంబర్ 255/1లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆవాసాలు ఏర్పాటు చేసుకొని మూడేళ్లుండగా ఉంటుండగా పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ధ్వంసం చేయడం అన్యాయమని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు గుగులోత్ వీరన్న నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ముందు ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇప్పించి, ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు వేసుకున్న గుడిసెలను సైతం ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్, శ్రీను, యాకుబ్, సంతోశ్, బాలు, రాంజీ పాల్గొన్నారు.

## హాస్టల్ తనిఖీ చేసిన ఏఎస్‌డబ్ల్యూవో

దంతాలపల్లి, ఏప్రిల్ 15: మండలంలోని పెద్దముప్పారం ఎస్సీ హాస్టల్‌ను మంగళవారం ఏఎస్‌డబ్ల్యూవో శివభాస్కర్ రావు తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వంట సామగ్రి, విద్యార్థులకు సంబంధించిన బెడ్స్, బెడ్ షీట్లు జిల్లా అధికారులకు ఎలాంటి సమాచారం అందించకుండా వార్డెన్ బయటకు తరలించడంతో స్థానికులు నిలదీశారు. దీంతో బయటకు తరలించిన వస్తువులను తిరిగి ఆటోలో హాస్టల్‌కు తీసుకవచ్చిన ఘటనపై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హాస్టల్‌ను తనిఖీ చేసి విచారణ చేపట్టినట్లు ఏఎస్‌డబ్ల్యూవో తెలిపారు. నివేదికను జిల్లా అధికారులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 15: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ మున్సిపల్ మాజీ ఫ్లోర్‌లీడర్ అజయ్ సారథి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ నిరుపేదలను తీవ్ర ఇబ్బందులు పెడుతోందన్నారు. మోదీ ప్రభుత్వం యువతను, అన్ని వర్గాల ప్రజలు మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, నవీన్, శ్రావణ్, అశోక్, జ్ఞానేశ్వర్, మహేశ్ పాల్గొన్నారు.

## సామాజికవేత్త అశోక్‌కు ఉగాది పురస్కారం

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 15 : మూడు దశాబ్దాలుగా విద్య, వైద్యం, సామాజిక రంగాల్లో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ పరికిపండ్ల అశోక్‌కు జాతీయ ఉగాది పురస్కారం లభించింది. మంగళవారం హైదరాబాద్‌లో పద్మశాలి సంఘంలో (పీబీఎన్) ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఈ అవార్డ్‌ను రాజ్యసభ మాజీ సభ్యుడు ఆనంద్ భాస్కర్ చేతులమీదుగా అందుకున్నారు. కరోనా కష్టకాలంలో 189 రోజులు బైక్‌యాత్ర నిర్వహించి 1,860 మెడికల్ క్యాంప్‌ల ద్వారా ఉచితంగా మందులు అందించిన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించినట్లు పేర్కొన్నారు. జాతీయ ఉగాది పురస్కారం అందుకున్న అశోక్‌ను బంధుమిత్రులు, స్నేహితులు అభినందనలు తెలియజేశారు.



రాజ్యసభ మాజీ సభ్యుడు ఆనంద్ భాస్కర్ చేతులమీదుగా జాతీయ ఉగాది పురస్కారాన్ని అందుకుంటున్న అశోక్

## 'వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు లౌకిక స్ఫూర్తికి విరుద్ధం'

కురవి, ఏప్రిల్ 15: కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లు రాజ్యాంగంలోని లౌకిక స్ఫూర్తికి విరుద్ధమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సీపీఐ స్థానిక కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలోని లౌకిక స్ఫూర్తికి విఘాతం కలిగించే ముస్లింలకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో సవరించడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను దొడ్డిదారిలో కొల్లగొట్టడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సవరిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్, సీపీఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, రైతు సంఘం నాయకుడు బుడమ వెంకన్న, ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు మజీద్ సదర్, ఎస్కే రషీద్, మజీద్ మున్సుబ్ యునూస్, జానీ, మౌలానా, సలీం రఫీ, దిన్ ఉసామా పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం


మరిపెడ: ఆర్థికసాయం అందిస్తున్న దాతలు


డోర్నకల్: ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

మరిపెడ/డోర్నకల్, ఏప్రిల్ 15: ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న స్పందన కుటుంబానికి పురపాలక సంఘం పరిధిలోని సీతారాంపురం కాలనీవాసులు మంగళవారం ఆర్థికసాయం చేశారు. కొమ్ము పరశురాములు కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారంగా మారగా కాలనీవాసులందరూ దశదినకర్మకు అవసరమైన ఆర్థికసాయంతోపాటు వంట సామగ్రి అందజేసినట్లు తెలిపారు. బోర గంగయ్య యాదవ్, జనక ముత్తయ్య, జనక ఉదయ్, రేఖ వెంకటేశ్వర్లు యాదవ్, మాచర్ల భద్రయ్య, అనంతగిరి శ్రీను, అనంతగిరి రామన్న, వీరబోయిన మురళీ యాదవ్, బయ్యా లింగన్న, అనంతగిరి రవి, మిడతపల్లి శ్రీను, బలేం రవి, సోమారపు నరేష్, గడ్డం మల్సూర్, అనంతగిరి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రావు, సోమారపు రమేశ్ పాల్గొన్నారు. డోర్నకల్‌కు చెందిన దుర్గాప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ 2002 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ స్నేహితులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. స్నేహితుడి కుటుంబానికి అండగానిలిచారు. బొబ్బల ఉపేందర్, ఎస్కే మదార్, హైమద్, దాసరి శ్రీను, సాగర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


శివ (ఫైల్)

గార్ల, ఏప్రిల్ 15: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన ఘటన తీర్లాపురంలో మంగళవారం జరిగింది. ఎస్సై రియాజ్‌పాషా తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మట్టిపాక శివ, పీక్లీ తండాకు చెందిన గుగులోత్ ప్రకాశ్, ఈదుల పూసపల్లికి చెందిన నరిగె శ్రీకాంత్ కారులో పోచారం గ్రామంలో ఓ శుభకార్యానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో మట్టిపాక శివకు తీవ్రగాయాలయ్యాయి. మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతిచెందాడు. గుగులోత్ ప్రకాశ్, నరిగె శ్రీకాంత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రియాజ్ పాషా తెలిపారు.

## 'ఆహ్వానించకుండా అవమానించారు'

దంతాలపల్లి, ఏప్రిల్ 15: కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి తనను ఆహ్వానించకుండా అవమానించారని పీఏసీఎస్ డైరెక్టర్ దర్శనల శైలజ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 14న మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ ప్రారంభించారని తెలిపారు. మహిళా డైరెక్టరైన తనను ఆహ్వానించకుండా అవమానించారని ఆరోపించారు.

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

తొర్రూరు, ఏప్రిల్ 15: గుడుంబా తయారు చేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఏఈఎస్, తొర్రూరు ఎక్సైజ్ ఇన్‌చార్జి రాజేశుని ప్రవీణ్ హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం తొర్రూరు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఆరు కేసులు నమోదు చేసి ఆరుగురిని అరెస్ట్ చేశారు. 40 లీటర్ల నాటుసారా, 410 కిలోల నల్లబెల్లం, వంద కిలోల పటిక స్వాధీ నం చేసుకోవడంతోపాటు ఒక కారు సీజ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గుడుంబా కేసుల్లో పట్టుబడితే పీడీ యాక్టు నమోదు చేస్తామన్నారు. ఎక్సైజ్ అధికారులు నాగేశ్వరరావు, బీ బాలరాజు, జీ చంద్రశేఖర్, తొర్రూరు ఎక్సైజ్ ఎస్సైలు ఎం.రవళీరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

## ఇద్దరు ఏఎన్‌ఎంలకు మెమోలు జారీ

దంతాలపల్లి, ఏప్రిల్ 15: మండలంలో ఇద్దరు ఏఎన్‌ఎంలకు మెమోలు జారీ చేసినట్లు వైద్యాధికారి చైతన్య మంగళవారం తెలిపారు. మండలంలోని కుమ్మరికుంట్ల సబ్‌సెంటర్ పరిధిలో ఇద్దరు ఏఎన్‌ఎంలు విధులపై నిర్లక్ష్యం వహించినందుకు జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మెమోలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

నెల్లికుదురు, ఏప్రిల్ 15 : మండల కేంద్రం పీహెచ్‌సీని మంగళవారం డీఎంహెచ్ఓ రవిరాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్, వేసవిలో గ్రామాల్లో ఆరోగ్య విషయాలపై చేపడుతున్న చర్యలు, మందుల నిల్వలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుతున్న వైద్యసేవలు, అందుబాటులో ఉన్న మందులు తదితర సౌకర్యాలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవిలో గ్రామాల్లో ముందస్తుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మండల వైద్యాధికారి డాక్టర్ రమ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

తొర్రూరు ఏప్రిల్ 15: పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనాన్ని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డీఈఓ రవీందర్ రెడ్డి అన్నారు. నాంచారిమడూర్ ఎంపీయూపీఎస్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీఐఎస్ఈలో నమోదు వివరాలను పరిశీలించి, థర్డ్ పార్టీ పరిశీలకులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల భౌతిక వసతుల నమోదు కచ్చితంగా ఉండాలన్నారు. ఎస్ ఏ–2 పరీక్షల నిర్వహణ, మధ్యాహ్న భోజన వంటగది, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేసి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను అభినందించారు. పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం తక్షణమే పూర్తి చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, హెచ్ఎం రాజేందర్, ఉపాధ్యాయురాలు సునీత, పరిశీలకుడు సంపత్‌రావు, సీఆర్పీలు వీణ, రమేశ్ పాల్గొన్నారు.